## 49. గరుడగమన రారా

**పల్లవి :**

గరుడగమన రారా నను నీ
కరుణ నేలుకోరా
పరమపురుష యే వెరపులేల నీ
మరుగు జొచ్చితిని అరమర సేయకు ॥గరుడ॥

**చరణములు :**

1. పిలువగానె రమ్మీ అభయము
తలపగానె యిమ్మీ
కలిమి బలిమి నాకిలలో నీవని
పలవరించితిని నలుగను గన్నయ్యా ॥గరుడ॥

2. పాలకడలిశయనా దశరథ
బాల జలజనయనా
పాలముంచుమను నీళ్లముంచు నీ
పాలబడితినిక జాలము సేయక ॥గరుడ॥

3. ఏల రావు స్వామీ నను నీవు
డేలుకోవదేమీ
ఏలువాడవని చాలనమ్మితిని
ఏలరావుకరుణాలవాల హరి ॥గరుడ॥

4. ఇంతవంతమేల భద్రగి-
రీశ వరకృపాలా
చింతలణచి శ్రీరామదాసుని
అంతరంగ పతివై రక్షింపుమి ॥గరుడ॥

# 49. సావేరి రాగం - ఆది తాళం

15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యం - సరిమపదస - సనిదపమగరిస

పల్లవి :

ధ స స స స స సా రి పపమ గ స రీ । స రి పమ గా రి గ రి । సా ; ; ; ॥
గ రు డ గ మ న రా రా . . . న ను నీ । క రు ణ . నే లు తో . । రా . . . ॥

ప ప ప ప ప ప ప దమ పదస సా స సా । ద స స సనిదా ద ప మ ।
ప ర మ పు రు ష యే . . వెరపు లే ల నీ । మరుగు జో . . చ్చితి ని ।

ప ద మ మ గా రి స ॥
అ ర మ ర సే య కు ॥ గరుడ . . .

(చరణములు పల్లవి వలెనే పాడదగును)